प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

తేది : 03/10/2023

# ది ది జనత సహకార బ్యాంకు లిమిటెడ్,గోధ్రా , జిల్లా పంచ్ మహల్ ,గుజరాత్ పై భారతీయ రిజర్వు బ్యాంకు ఆర్ధిక జరిమానా ( పెనాల్టీ ) విధింపు

పట్టణ సహకార బ్యాంకులు, తమ డైరెక్టర్లు, వారి బంధువులకు ప్రమేయము ఉన్న, లేదా ముఖ్యమైన పదవులలో ఉన్న ట్రస్ట్ లకు, సంస్థలకు విరాళాలు ఇచ్చేటప్పుడు,భారతీయ రిజర్వు బ్యాంకు విడుదల చేసిన నిబంధనలను పాటించనందుకు, పట్టణ సహకార బ్యాంకుల లో తమ డైరెక్టర్లకు ఇవ్వదలచిన రుణాల విషయములోను , డైరెక్టర్ల బంధువులకు లాభము చేకుర్చే సంస్థలకు/కంపెనీలకు రుణాలు ఇచ్చేవిషయములో భారతీయ రిజర్వు బ్యాంకు విడుదల చేసిన డైరెక్టర్లకు రుణాలు -డైరక్టర్లు హామీదారులుగా/ష్యూరిటీ పై ఇచ్చే రుణాలు - వివరణ లను పాటించనందులకు గాను ది జనత సహకార బ్యాంకు లిమిటెడ్,గోధ్రా, జిల్లా పంచ్ మహల్ ,గుజరాత్ పై భారతీయ రిజర్వు బ్యాంకు , తమ ఉత్తర్వు తేది 31/08/2023 ద్వారా రు.3.50 లక్షల (అక్షరాల మూడులక్షల ఏభై వేల రూపాయలు మాత్రమె)జరిమానా విధించినది.
బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)( ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది.
చట్టబద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరుబ్యాంకు తమఖాతాదారులతో చేసుకున్న ఒప్పందాలు లేదా లావాదే వీల ప్రామాణికతలకు సంబంధించినది కాదు .

## నేపథ్యము

ఈ బ్యాంకు యొక్క 31-03-2022 తేది నాటి ఆర్ధిక పరిస్థితి ప్రామాణికముగా రిజర్వు బ్యాంకు వారు చట్ట బద్ధ తనిఖీ నిర్వహించారు.ఆ తనిఖీ నివేదికను,ముప్పు(రిస్క్) అంచనాల నివేదిక మరియు తత్సంబంధిత పత్రములను పరిశీలించిన మీదట బహిర్గతమైన అంశాలు. (i)ఈ బ్యాంకు తమ పాలక వర్గము లోని ఒక డైరెక్టరు ట్రస్టీ గా వున్నట్రస్ట్ కు విరాళము

ఇచ్చింది.(ii) బ్యాంకు డైరెక్టర్ల బంధువులని హామీగా పెట్టుకుని రుణాలు మంజూరు చేసింది.
తదనుగుణంగా,పైన పొందుపరచిన అవకతవకలు జరిగినందులకు గాను, భారతీయ రిజర్వు బ్యాంకు  ఆదేశాలు పాటించనందులకుగాను ఈ బ్యాంకుపై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వ వలసినదిగా బ్యాంకు కు నోటీసు ఇవ్వడమైనది.

ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట,రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక పరమైన జరిమానాను విధించడమైనది.

**యోగేష్ దయాళ్**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన 2023-2024/1030**